ChimataMusic.com

# సన్నాయి రాగానికి.. ఈ చిన్నారి నాట్యానికీ..

**చిత్రం: సన్నాయి అప్పన్న (1980)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: G K వెంకటేష్**

---

**పల్లవి:**

సన్నాయి రాగానికి.. ఈ చిన్నారి నాట్యానికీ..

సన్నాయి రాగానికి.. ఈ చిన్నారి నాట్యానికీ..

ఒకే తాళమైనది.. ఈడూ జోడుగా.. తోడూ నీడగా..

**చరణం 1:**

ఏ మువ్వ ఎదలో మోగి, ఏ నవ్వు చెలరేగే??

ఏ ఓర చూపు దూసి, ఏ రూపు నిలవేసీ??

ఏ ఓర చూపు దూసి, ఏ రూపు నిలవేసీ??

చిలిపిగా.. చెలిమిగా..

వలపుగా.. వరముగా..

హృదయాలు కలబోసెనో..

సన్నాయి రాగానికి.. ఈ చిన్నారి నాట్యానికీ

ఒకే తాళమైనది.. ఈడూ జోడుగా.. తోడూ నీడగా..

## చరణం 2:

ఏ స్వరము నీలో మెదిలీ, నా పదము పలికిందో!!

ఏ సొగసు నీలో మెరిసీ, నా శృతిని తెలిపిందో!!

జతులుగా.. కళలుగా..

లయలుగా.. హొయలుగా..

స్వర్గాలు తెరిపించెనూ!!

సన్నాయి రాగానికి.. ఈ చిన్నారి నాట్యానికీ..

ఒకే తాళమైనది.. ఈడూ జోడుగా..తోడూ నీడగా..

ఈడూ జోడుగా.. తోడూ నీడగా..